క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నారాయణపేట: జిల్లా కేంద్రంలో శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సబ్‌స్టేషన్‌లో ఫీడర్ మరమ్మతు పనుల కారణంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ మహమ్మద్ రఫీ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చిన్న పిల్లల ఆస్పత్రి ఫీడర్ కింద పాత బస్టాండ్, హాజీఖాన్‌పేట్ ఏరియా, ఆర్డీఓ ఆఫీస్, ప్రభుత్వ ఆస్పత్రి, శివాజీనగర్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. అలాగే యాదగిరి ఫీడర్ కింద శాతవాహన కాలనీ, గురుకుల స్కూల్, సత్యనారాయణ టెంపుల్, పళ్ల ఎక్లాస్పూర్ రోడ్డు ఏరియాలో విద్యుత్ అంతరాయం ఉంటుందని వినియోగదారులు, వ్యాపారస్తులు సహకరించాలని ఏఈ కోరారు.

కాల్వలోకి దూసుకెళ్లిన కారు..



మరికల్: మండల కేంద్రం సమీపంలోని ఓ కారు కేఎస్పీ కాల్వలోకి దూసుకెళ్లింది. శుక్రవారం నారాయణపేట నుంచి హైదరాబాద్ వెళ్తున్న నలుగురు వ్యక్తులు మరికల్ దాటిన తర్వాత భవాని దాబా వద్ద అదుపు తప్పి కోయిల్‌సాగర్ పిల్ల కాల్వలోకి దూసుకెళ్లింది. వెంటనే గమనించిన వాహనదారులు, దాబాలో పనిచేస్తున్న సిబ్బంది వారిని కారులో నుంచి బయటకు తీశారు. నలుగురికి ఏలాంటి గాయలు కాకుండా బయటపడటంతో ఊపిరి పిల్చుకున్నారు.

నేడు నర్వ బంద్‌కు పిలుపు

నర్వ: బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ శనివారం నర్వ బంద్‌కు పిలుపునిచ్చినట్లు హిందు ఐక్యవేదిక సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు.. మండల కేంద్రంలో సాముహిక ర్యాలీ ఉంటుందన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి ర్యాలీలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలుపాలన్నారు. హిందువులపై జరుగుతున్న దాడులను ఖండించేందుకు ప్రజలు పెద్ద ఎత్తున ఈ నిరసన కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

ప్రమాదకరంగా మలుపు



మాగనూర్: మండలంలోని కొత్తపల్లి గ్రామానికి వెళ్లే బీటీ రోడుపై పలుచోట్ల మలుపు ప్రమాదకరంగా ఉన్నాయి. దీంతో ఈ రహదారిపై ప్రయాణికులు వెళ్లడానికి జంకుతున్నారు. ఈ మార్గంలో గతంలో చాలా ప్రమాదాలు కూడా సంభవించిన అధికారులు మాత్రం స్పందించడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మలుపు వద్ద ప్రమాద సూచిక బోర్డులను ఏర్పాటు చేయడంతోపాటు తగిన జాగ్రత్తలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఉత్తమ ఉద్యోగులకు సన్మానం..



ఊట్కూరు: మండల తహసీల్దార్ కార్యాలయంలో జిల్లా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైనా అధికారులకు శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఉత్తమ అవార్డు గ్రహీతలు తహసీల్దార్ రవి, సీనియర్ అసిస్టెంట్ రాఘవేంద్రారెడ్డిలకు శాలువాతో సత్కరించారు. మాజీ జెడ్పీటీసీ అశోక్‌కుమార్‌గౌడ్, ఇబాదూర్ రహమాన్, నాయకులు సూరయ్యగౌడ్, సుధాకర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, తరుణ్‌కుమార్, ఆనంద్‌రెడ్డి పాల్గొన్నారు.

లైంగిక దాడిపై కేసు నమోదు

ఊట్కూరు: మండలంలోని ఓ గ్రామంలో వృద్ధురాలిపై లైంగిక దాడికి పాల్పడిన సంఘటనలో పెద్దపొర్లకు చెందిన సత్యంపై కేసు నమోదు చేసినట్లు సీఐ చంద్రశేఖర్ తెలిపారు. ఈ మేరకు బాధితురాలిని చికిత్స నిమిత్తం నారాయణపేట ఆస్పత్రికి తరలించామని చెప్పారు.

ఉమ్రా యాత్రికుడికి సన్మానం

అమరచింత: పట్టణానికి చెందిన సయ్యద్ సిరాజ్ దంపతులు ఉమ్రా యాత్రకు వెళ్తున్న సందర్భంగా శుక్రవారం జామియా మసీదు కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అదే విధంగా టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు శాలువా, పూలమాలతో సత్కరించారు. అయూబ్‌ఖాన్, అన్సారీ, ఖాజాహుస్సేన్, అశు, తౌఫిక్ పాల్గొన్నారు.



పేట శిశుమందిర్ పాఠశాలలో హారతి ఇస్తున్న మహిళలు..



ధన్వాడలో పూజలు చేస్తున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మివ్రతం

నారాయణపేట/నారాయణపేట రూరల్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వివిధ పాఠశాలల్లో మహిళా టీచర్లు, పిల్లల తల్లులు సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని అచరించుకున్నారు. జిల్లా కేంద్రంలోని శక్తి పీఠం శ్రీ సంత్ మతమూల మహా సంస్థానంలో శుక్రవారం పురస్కరించుకుని శక్తి పీఠం ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతాన్ని మహిళలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు.. మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మండలంలోని కోటకొండ, అశోక్‌నగర్ సరస్వతి శిశుమందిర్, కొల్లంపల్లి కేశవ శిశుమందిర్, పాఠశాలల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బిల్వపత్రి వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య పూజలు నిర్వహించి ముత్తైదువులు ఒకరికొకరు వాయినాలు ఇచ్చారు.

మక్తల్: శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని పట్టణంలోని సరస్వతి శిశుమందిర్, వాసవి ఆలయాల్లో మహిళలు భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. ఈ మేరకు.. మహిళలు నూతన వస్త్రాలను ధరించి ఇండ్లలో శుభ్రతతో మామిడి తోరణాలు, పూలతో మంటపాలను ఏర్పాటు చేసి లక్ష్మి దేవి అమ్మవారిని వివిధ రకాలు అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరు: మండలంలోని భవాని మందిర్, సరస్వతి శిశుమందీర్‌లో శుక్రవారం ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. వేదాపండితులు హరిసర్వోత్తమరావు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వ్రతాన్ని నిర్వహించారు. హెచ్ఎం జయప్రకాష్, భవాని మందిర్ అధ్యక్షుడు చౌదరి అశోక్, చందులాల్, డా సుభాష్, చంద్రప్రకాష్ పాల్గొన్నారు.



నారాయణపేటలో సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళ భక్తులు

ధన్వాడ: శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని మండలంలో మహిళలు వరలక్ష్మి వ్రతాలను నిర్వహించారు. చైతన్య విద్యామందిర్ పాఠశాలలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని పలు గ్రామాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలను మహిళలు, భక్తులు ఘనంగా నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన వంటి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.



అలంకరణలో అమ్మవారు



ఊట్కూర్‌లో..



మక్తల్‌లో ..



పేట లోకాయపల్లిలో..

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఊట్కూరు: మక్తల్‌లోని ఉన్న ఎస్సీ, ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం ప్రభుత్వ ఆస్పత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ మేరకు.. సీజనల్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రతపై డా భవాని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది విజయ్‌కుమార్, గోవిందమ్మ, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది

తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు



మక్తల్: గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మండలంలోని పారేవుల వద్ద మిషన్ భగీరథ పంప్‌హౌజ్ వద్ద నూతనంగా అమర్చిన మూడు మోటర్లను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈమేరకు.. తాగునీటి వృధా చేయొద్దని కోరారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు పంప్‌హౌజ్‌ను ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హన్మంతు, నాయకులు ఆనంద్‌గౌడ్, గోవర్ధన్, నాగేందర్, చెన్నయ్యగౌడ్ పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

ఆత్మకూర్: పరిసరాల పరిశుభ్రతతోనే అందరికి మేలు చేకూరుతుందని, దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకుని రోగాలు తరిమేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రిరవికుమార్, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు అన్నారు. శుక్రవారం ఫ్రై డే డ్రై డే సందర్భంగా 3వ వార్డులో కౌన్సిలర్ అశ్విన్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి ముమ్మరంగా పారుశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. కౌన్సిలర్లు, పురపాలిక సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

అమరచింత: పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉంటామని, పరిసరాల పరిశుభ్రత కోసం మున్సిపల్‌కు ప్రజలు సహకరించాలని మున్సిపల్ ప్రత్యేక అధికారి, మత్స్యశాఖ ఏడీ లక్ష్మప్ప, చైర్‌పర్సన్ మంగమ్మ అన్నారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని పదో వార్డులోని కాలనీలో పర్యటించారు. ఏపుగా పెరుగుతున్న గడ్డి పొదలను తొలగించే పనులను మున్సిపల్ కార్మికులతో చేయించారు.



ఆత్మకూర్‌లోని పారుశుద్ధ్య కార్యక్రమాల్లో పాల్గొన్న చైర్‌పర్సన్ గాయత్రి తదితరులు



అమరచింతలో పనులు పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంగమ్మ, ప్రత్యేక అధికారి లక్ష్మప్ప

అర్హులకు రుణ మాఫీ వర్తింప జేయాలి

నారాయణపేట: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రధాన హామీల్లో ఒకటైన రైతు రుణమాఫీ మూడో విడతపై స్పష్టత ఇవ్వాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుభాష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం రేషన్‌కార్డు నిబంధనలతో అర్హులకు లక్ష, రెండు లక్షలలోపు పంట రుణం మాఫీకి నోచుకోవడం లేదన్నారు. ఆగస్టు 15న రూ. 2 లక్షలలోపు రుణం కలిగి ఉన్న రైతులకు రుణమాఫీ చేస్తానన్న సీఎం 24గంటల గడిచిన అమలు చేయడం లేదన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల మాఫీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. మాటలకు చేతలకు పొంతనలేకుంటా రుణమాఫీ విషయంతో ప్రభుత్వం విఫలమవుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హులకు రేషన్‌కార్డు నిబంధనను తొలగించి మాఫీ వర్తింపజేయాలని కోరారు.

మాజీ మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం

నారాయణపేట: ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలపై మాజీ మంత్రి కేటీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ సలీం ఆధ్వర్యంలో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ మేరకు.. బీఆర్ఎస్ పార్టీకి, కేటీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు ఎండీ గౌస్, బోయ, శరణప్ప, యూసుఫ్ తాజ్, ఎరుకలి వెంకటయ్య, వెంకట్ రెడ్డి, జట్రం విష్ణు, జనార్ధన్ గౌడ్, పళ్ల అనిల్, బోయ విజయ్, మారెప్ప, అంజి, రవికిరణ్, శ్రీనివాస్, హనీఫ్, ప్రశాంత్, గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

మరికల్: మాజీ మంత్రి కేటీఆర్ మహిళలపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని కాంగ్రెస్ జిల్లా నాయకులు సూర్యమోహన్, వీరన్న అన్నారు. శుక్రవారం మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరగాంధీ చౌరస్తాలో కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ మేరకు.. కేటీఆర్ మహిళలపై అగౌరవంగా మాట్లాడిన నాయకులకు సరైన సమయంలో మహిళలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రెస్ నాయకులు సూర్యమోహన్, వీరన్న, హరీష్, కృష్ణయ్య, రామకృష్ణ, ఆంజనేయులు, కుర్మయ్య, గోపాల్, రామకృష్ణారెడ్డి, రాములు, చెన్నయ్య, శ్రీను పాల్గొన్నారు.




మరికల్‌లో కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

ధన్వాడ: మహిళలను అవమానపర్చిన మాటలు మాట్లాడిన మాజీ మంత్రి కేటీఆర్ మహిళలకు క్షమాపణ చెప్పాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరహరి డిమాండ్ చేశారు. ఈ మండల కేంద్రంలోని కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రహిమన్‌ఖాన్, నరేందర్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, నరేందర్, నర్సింహులు, యూసుఫ్, రాఘవేందర్‌రెడ్డి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్

అల్లుకున్న నిర్లక్ష్యం..



విద్యుత్ టవర్‌కు అల్లుకున్న పచ్చని తీగలు

మండలంలోని ఎలిగండ్ల ఎమ్మోనోనిపల్లి గ్రామాల శివారుల మధ్య జాతీయ రహదారి పక్కనే ఓ విద్యుత్ టవర్‌కు పచ్చని తీగలు అలుముకోవడంతో ప్రమాదంగా మారింది. విద్యుత్ తీగల నుంచి చెట్టు పచ్చని తీగలకు కరెంట్ సరఫరా అయ్యే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి విద్యుత్ టవర్‌కు తీగలను తొలగించాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

– మరికల్

సంప్రదించవలసిన అధికారి: రవికాంత్, ట్రాన్స్‌కో ఏఈ, మరికల్, సెల్: 9440813466

కొవ్వొత్తులతో వైద్యుల ర్యాలీ



కొవ్వొత్తులతో ర్యాలీ చేపట్టిన వైద్యులు

నారాయణపేట: కోల్‌కత్తాలో వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని పట్టణంలోని వైద్యులు శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈమేరకు.. మెడికల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వై మల్లికార్జున్ మాట్లాడారు.. వైద్య విద్యార్థినిపై అత్యాచారం చేసి చంపటం సభ్య సమాజం సిగ్గుపడేలా ఉందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డా మల్లికార్జున్, కార్యదర్శి జయచంద్ర, మోహన్, కోశాధికారి గీత, విశ్వనాథ్, రాంబాబు ప్రసాద్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

నేడు ప్రైవేట్ ఆస్పత్రుల్లో సేవలు బంద్

వైద్యవిద్యార్థి మృతికి సంఘీభావం తెలుపుతూ ఐఎంఏ పిలుపుమేరకు శనివారం ఉదయం 6గంటల నుంచి ఆదివారం ఉదయం 6గంటల వరకు ఓపీ సేవలను రద్దుచేస్తున్నామని వైద్యులు తెలిపారు.

వాజ్‌పేయి సేవలు చిరస్మరణీయం

నారాయణపేట రూరల్: మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి దేశ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావునామాజీ అన్నారు. స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న కాలంలో ప్రతీ గ్రామానికి సడక్ యోజక కింద బీటీ రోడ్డు వేసిన చరిత్ర ఉందన్నారు. ప్రజలకు వైద్యం, విద్య, న్యాయం మాత్రమే ఉచితంగా అందాలని కోరారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో రఘువీర్‌యాదవ్, సత్యాయాదవ్, మధన్, నందు నామాజీ, కృష్ణ, వెంకటయ్య, ఉమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సిమెంట్ రింగుల తొలగింపు

మరికల్: జాతీయ రహదారి ఇరువైపుల ప్లాట్‌ఫారం పై షో చెట్లను నాటేందుకు ఏర్పాటు చేసి వృథాగా వదిలేసిన సిమెంట్ రింగులను కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం పంచాయతీ సిబ్బంది తొలగించారు. మాజీ సర్పంచ్ రెండేళ్ల క్రితం మరికల్‌లో రోడ్డుకు ఇరువైపుల షో చెట్లను ఏర్పాటు చేసేందుకు దాదాపు 1500 సిమెంట్ రింగులను ఏర్పాటు చేశారు. కానీ చెట్లను నాటకుండనే వృథాగా వదిలేశారు. చివరకు వ్యాపారులు వాటిలో చెత్తచెదారం వేసి నిప్పు పెడుతుండటంతో గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో వెంటనే రోడ్డుకు ఇరువైపుల ప్లాట్‌ఫారం పై ఉన్న రింగులను తొలగించి అక్కడి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. దీంతో పంచాయతీ సిబ్బంది ట్రాక్టర్‌లో ఎక్కించి మాజీ సర్పంచ్ స్థలంలో దించారు. రింగులకు సంబంధించిన బిల్లు మంజూరు కాలేదని కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు.



సిమెంట్ రింగులను ట్రాక్టర్‌లో ఎక్కిస్తున్న సిబ్బంది

హెచ్ఎంకు వినతి

ఊట్కూరు: మండలంలోని సీపీఎస్ హెచ్ఎం గురునాథ్‌తల్లి దండ్రుల సమావేశం నిర్వహించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరికాదని ఏబీవీపీ జిల్లా నాయకులు భరత్ ఆరోపించారు. శుక్రవారం ఏబీవీపీ నాయకులతో కలిసి హెచ్ఎంకు వినతిపత్రాన్ని అందించారు. ఈ మేరకు.. వారు మాట్లాడుతూ.. సీపీఎస్ పాఠశాలను జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ ఉర్దూమీడియంకు కేటాయిస్తూ ప్రధానోపాధ్యాయులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. ఆదర్శ పాఠశాల చైర్మన్ విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేసి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉండగా కొంత నాయకులు ఒత్తిడిలకు ప్రధానోపాధ్యాయులు తలొగ్గి పాఠశాలను ఊర్దుమీడియంకు కేటాయించడం సమంజసం కాదని అన్నారు. ఆయన తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి ధర్నా చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు అనీల్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.